నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 12°

పెద్దపల్లి

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntpdpl.com పేజీలు : 16



- జిల్లాలో న్యూ ఇయర్ హంగామా
- అర్ధరాత్రి ఆనందోత్సాహాల నడుమ 2018కు ఘన స్వాగతం
- మిన్నంటిన సంబురాలు
- స్పెషల్ ఆఫర్లతో ఆకట్టుకున్న వ్యాపారులు
- మద్యం దుకాణాల వద్ద బారులు

... వివరాలు 14లో

మీ సహకారం మరువలేనిది



ఇన్‌చార్జికలెక్టర్‌ను సన్మానిస్తున్న పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల సంఘం

- 15నెలల కాలం ఎంతో సంతృప్తినిచ్చింది
- ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి
- అందరి నుంచి చక్కని తోడ్పాటు అందింది : విజయేందర్‌రెడ్డి
- కలెక్టరేట్‌లో ప్రభాకర్‌రెడ్డికి, నందనగార్డెన్‌లో డీసీపీకి ఘన వీడ్కోలు
- హాజరైన చీఫ్‌విప్, ఆర్టీసీ చైర్మన్, సీపీ దుగ్గల్, ఎమ్మెల్యేలు

.. 16లో

పెద్దపల్లి

ntnews.com ntpdpl.com

అన్ని రంగాల అభివృద్ధికి కృషి

■ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ రూరల్ : తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేగడిమద్దికుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణానాకి ఆదివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలలకు సీడీపీ నిధుల నుంచి రూ. 12 లక్షలు మంజూరయినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏస్ఎంసీ చైర్మన్ నల్లగొండ స్వామిగౌడ్, సర్పంచ్‌లు కోదాటి రాజకొంరయ్య, మ్యాకల పోచాలు, ఏంఈఓ నర్సింగం, సింగిల్ విండో చైర్మన్లు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, ఎంపీటీసీలు తిరుపతి, నారాయణ, టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలజీ రావు, నాయకులు ఉన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

బాధిత కుటుంబాలకు పరామర్శ..

ఓదెల : మండలంలోని గోపరపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. పింగిలి మధురమ్మ, పిస్‌రెడ్డి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా, ఆయా కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి, మృతి గల కారణాలు తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య, సర్పంచ్ తుంగాని సాయిలు, నాయకులు పోలపెల్లి బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

పంచాయతీరాజ్ శిక్షణకు సర్పంచ్‌ల ఎంపిక

కాల్వశ్రీరాంపూర్ : పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టీఎస్ఐపాడ్‌లో జనవరి 3న జరిగే ఒక్క రోజు శిక్షణకు కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిల్ల సర్పంచ్ అటికం శంకరయ్య, సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల సర్పంచ్ బి.రాజమల్లయ్య లకు ఆహ్వానం అందింది. పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తూ, పలు కార్యక్రమాల్లో నైపుణ్యం ప్రదర్శించిన ఈ సర్పంచ్‌లకు ఆహ్వానం అందింది. పంచాయతీ అభివృద్ధిలో ప్రతిభ కనబర్చి, నైపుణ్యం ప్రదర్శించిన సర్పంచ్‌కు హైదరాబాద్‌లో జరిగే



శంకరయ్య



రాజమల్లయ్య

శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానం అందడంపై వారిని పలువురు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం పెరిగింది

■ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్ : మెరుగైన వసతులు, అనుభవజ్ఞులైన డాక్టర్లచే నిర్వహిస్తున్న ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్ కూతురు దీపకళ సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానలో బిడ్డకు జన్మనివ్వగా, ఆదివారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కేసీఆర్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ దవాఖానలంటే ప్రజలకు భయముండేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ దవాఖానలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు స్వాతి, టీఆర్ఎస్ నాయకులు బాలాజీరావు, పాల రామారావు, తిప్పారపు దయాకర్, బుర్ర శ్రీనివాస్, శ్రీగిరి శ్రీనివాస్, మొల్గూరి అంజయ్య గౌడ్, క్యాదాసి చంద్రమౌళి, శివ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

ఎలిగేడు : మండలంలోని శివపల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం షిఫ్టు డిజైర్ కారు బోల్తా పడినట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు. ఎలిగేడు నుంచి కాట్నపల్లికి వెళ్తుండగా, అదుపు తప్పి కారు బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు జూలపల్లి కానిస్టేబుల్ అతారొద్దీన్ తెలిపాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా సంతోష్

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ అధ్యక్షుడిగా పెద్దపల్లికి చెందిన కుంభం సంతోష్‌ను నియమిస్తూ ఆదివారం జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశంతో పాటు సీనియర్ నాయకులు సంతోష్‌ను పూలమాలు వేసి అభినందించారు. నియోజకవర్గంలోని ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతూ ముదిరాజ్ మహాసభ పటిష్టతకు కృషి చేస్తానని సంతోష్ పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య, రాష్ట్ర నాయకులు పుట్ట మొండయ్య, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ ఉపగవర్నర్ డాక్టర్ విజయ

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : పెద్దపల్లి లయన్స్ క్లబ్ రెండో ఉప గవర్నర్ డాక్టర్ రేకులపల్లి విజయ పుట్టిన రోజు పురస్కరించుకుని జెండా చౌరస్తాలోని చిరు వ్యాపారులకు గొడుగులను అందించారు. ముందుగా డాక్టర్ విజయ ఇంటి వద్ద లయన్స్ క్లబ్ సభ్యులు బర్త్‌డే కేక్ కట్ చేసి సంబరాలు జరుపడంతో పాటు జెండా చౌరస్తాలో పులహోర అన్నదానం చేశారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు నిట్టూరు శ్రీనాథ్‌కుమార్, జోన్ చైర్మన్ కావేటి రాజగోపాల్, సభ్యులు బాబురావు, సయ్యద్ అజీజ్, విజయ్‌కుమార్, దూడం కనుకయ్య, నరసింహస్వామి, కజ్జపు భగవాన్, జయ్‌పాల్‌రెడ్డి, కొమ్ము కరుణాకర్, శ్రీనివాస్, హన్మంతరావు, దొమ్మటి కనుకయ్య, కొమ్ము తిరుపతి, మెతుకు తిరుపతి, కిరణ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం : మండల కేంద్రంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు నీడనిచ్చే గొడుగులను పంపిణీ చేశారు. లయ్యన్స్ క్లబ్ వీడీజీ డాక్టర్ ఆర్ విజయ పుట్టిన రోజు వేడుకలను క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సామ ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి తలమక్కి రవీందర్ శెట్టి, కోశాధికారి ఎలగందుల అశోక్, సంయుక్త కార్యదర్శి ఎండీ హఫీజ్, టైమర్ ఎండీ బాబా, పీఆర్ఓ కోరుకంటి స్వామి, సభ్యులు కేతిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఇట్టెడి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, సామ మల్లారెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

సుల్తానాబాద్ రూరల్ : క్రీడాకారులను పోత్సహించేందుకు క్రికెట్ కిట్‌ను అందించడం జరిగిందని టీఆర్ఎస్ పార్టీ శాస్త్రీనగర్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని పూసాల గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రీనగర్ క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను తిరుపతి సొంత ఖర్చులతో కొనుగోలు చేసి వారికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని క్రీడాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కల్వల శంకర్, ఆశాడం రవి, బండి రాజయ్య, కల్వల లక్ష్మణ్ పాటు తదితరులు ఉన్నారు.



క్రికెట్ కిట్ అందిస్తున్న తిరుపతి

పోశమ్మ బోనాలు

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలో ఆదివారం రేణుకా ఎల్లమ్మ కోలాట బృందం మహిళలు పోశమ్మ బోనాలు నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి, బోనంతో బయలు దేరి, బోనం వండి పోశమ్మకు నైవేద్య సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతి రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం కోలాట బృందం మహిళలకు కోలలు పంపిణీ చేశారు. వార్డు సభ్యుడు జంగ రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జంగ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఎనగందుల వెంకటేష్, నాయకులు కట్కం సునీల్‌రావు, ఈర్ల శంకర్, చల్ల చంద్రమౌళి, ముల్కోజు వెంకటేశ్వర్లు, రాధాకృష్ణారెడ్డి, చిలువేరు సంపత్, గుడిపాటి మనోహర్‌రెడ్డి, జంగ శ్రీనివాస్ రెడ్డి, చినవేన సంపత్, తదితరులు పాల్గొన్నారు.



కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు



జిల్లా ఇన్‌చార్జి డీఆర్వోగా పద్మయ్య



కలెక్టరేట్ : జిల్లా ఇన్‌చార్జి డీఆర్వోగా మంథని ఆర్డీఓ బైరం పద్మయ్యకు బాధ్యతలు అప్పగిస్తూ ఆదివారం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జి డీఆర్వోగా పని చేస్తున్న అశోక్‌కుమార్‌కు ఇప్పటికే సింగరేణి డిప్యూటీ కలెక్టర్, భూ సేకరణ విభాగం, పెద్దపల్లి ఆర్డీఓగా బాధ్యతలు ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో బాధ్యతలను మంథని ఆర్డీఓ పద్మయ్యకు కేటాయిస్తూ ఇన్‌చార్జి కలెక్టర్ ఉత్తర్వులు వెలువరించారు.













సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెటర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ జోక్యాన్ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధాన తత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్టినాండ్ లోనిస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖీ

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) అర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టూ స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - అఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్ట్రన్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

JUNIOR INTER ENGLISH

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family
2. Reign
3. One
4. Alas
5. Natural
6. Greeting
7. Clearly
8. Arrive
9. Knit
10. Snow
11. Sharp
12. Perpetrate
13. Avidly
14. Relentless
15. Important
16. Pleasure
17. Freeze
18. Mould
19. Disconcerted
20. tournament
21. Friend
22. Eighteen
23. Synonym
24. Absolute
25. Agitate
26. Quick
27. Insolently
28. Knight
29. Tiger
30. Fuming
31. Measly
32. Googly
33. Moral
34. Ridiculous
35. Delightfully
36. mother
37. Friendly
38. Dictation
39. Corporation
40. Together
41. Moral
42. Praying
43. Arrive
44. Prepare
45. Widow
46. Forgo
47. Scrutiny
48. Stumping
49. Eye ball
50. Spurious
51. Staunch
52. Liberty
53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r	26. Tomb- b
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- w	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

ఇన్‌చార్జి కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

కలెక్టరేట్ : పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఆదివారం ఆర్వీ కర్ణన్ ప్రస్తుత ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అలుగు వర్షిణి బదిలీ కావడంతో ఇక్కడే జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న ఎస్. ప్రభాకర్‌రెడ్డిని ఇన్‌చార్జి కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. అయితే ఇంతకాలం ఇన్‌చార్జి కలెక్టర్‌గా పని చేసిన ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పదవీ విరమణ పొందడంతో ఖాళీ అయిన పెద్దపల్లి కలెక్టర్ స్థానానికి ఇన్‌చార్జి కలెక్టర్‌గా మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగిస్తూ శనివారం రాత్రి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్పీ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఆర్వీ కర్ణన్ ఆదివారం మంచిర్యాలలోనే పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తూ ఫైలుపై సంతకం చేశారు. ఆయన ఒక ట్రెండు రోజుల్లో జిల్లాకు రానున్నట్లు సమాచారం.

అభివృద్ధిలో ముందంజ

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్
- కుల సంఘ భవన నిర్మాణాలకు శంకుస్థాపన
- టీఆర్‌ఎస్‌లో చేరికలు

ధర్మారం : అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందజలో ఉన్నదని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ధర్మారం మండలం కొత్తూరులో ఈశ్వర్ పర్యటించారు. ఈ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో ముదిరాజ్ కుల సంఘ భవనం నిర్మాణం, రూ. 4 లక్షల వ్యయంతో వాల్మీకి బోయ కుల సంఘం భవన నిర్మాణంతో పాటు మున్నూరు కాపు, పద్మశాలీ కుల సంఘ భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ మద్దెల నర్సయ్య, ఎంపీటీసీ తాళ్లపల్లి లింగయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మున్నూరు కాపు కుల సంఘం, ముదిరాజ్ కుల సంఘాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో ఈశ్వర్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు.



టీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న ఈశ్వర్

వారికి ఈశ్వర్ పార్టీ కండువాలు కప్పి టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూన్నూరు కాపు, వాల్మీకి బోయ కులస్తులు ఈశ్వర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం చీఫ్‌విప్ ఈశ్వర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగు నీరందించాలనే సంకల్పంతో నీటి రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇందులో అతి కీలకమైనది కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం అతి వేగంగా జరుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఉప సర్పంచ్ సాగల కొమురేశం, ఎంపీడీఓ చంద్ర ప్రకాశ్, గ్రామ శాఖ టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సాయిని కొమురయ్య, మాజీ అధ్యక్షుడు బానోతు రాజేశం నాయక్, ప్రధాన కార్యదర్శి కత్తెర్ల సది, మాజీ ఎంపీటీసీ భూక్యా రాజేశం నాయక్, పార్టీ మండలాధ్యక్షుడు గుర్రం మోహన్‌రెడ్డి, నంది మేడారం సింగిల్ విండో అధ్యక్షుడు పూస్కూరు నర్సింగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు పెంచాల రాజేశం, పార్టీ సీనియర్ నాయకుడు పూస్కూరు జితేందర్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఎగ్గెల స్వామి, చొప్పరి చంద్రయ్య, నాయకులు ఆవుల మల్లయ్య, పాకాల రాజయ్య, మూల మల్లేశం, మేడవేని పెద్దన్న, ఎండి హఫీజ్, ఎండి బాబా, గంగాధర గంగయ్య, కారుపాకల రాజయ్య, పాటకుల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కలెక్టరేట్ : తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజారోగ్యం పైనే ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతుందనీ, అందులో భాగంగానే ఆర్థికంగా వెనుకబడిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్, ముందస్తు ఎల్‌ఓసీ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకోవాలన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 4 కోట్ల మేరకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే పెద్దపల్లి పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పున్నం దివాకర్‌రెడ్డికి ఆపరేషన్ నిమిత్తం ముందస్తుగా సీఎం సహాయ నిధి నుంచి రూ. 7 లక్షలను మంజూరు చేయగా, ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే, ఓదెల మండల కేంద్రానికి చెందిన పల్కపాటి మల్లయ్యకు రూ. 20 వేలు, పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సరితకు రూ. 5 వేలు, పెద్దపల్లి మండలం చందపల్లికి చెందిన రాజం ఓదెలుకు రూ. 14,500, కాల్వశ్రీరాంపూర్ మండలం పందిళ్లకు చెందిన సాగర్‌కు రూ. 16వేలు, సుల్తానాబాద్ మండలం తొగర్రాయికి చెందిన అరుణ్‌కుమార్ రూ. 9,500 చొప్పున మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి వైస్ ఎంపీపీ దాసరి చంద్రారెడ్డి, ఓదెల ఎంపీటీసీ బోడకుంట శంకర్, పెద్దపల్లి మండల కో–ఆప్షన్ సభ్యుడు హబీబ్ ఉర్ రెహమాన్, పందిళ్ల సర్పంచ్ శంకర్, టీఆర్‌ఎస్ నాయకులు బాలాజీరావు, గంట రమేశ్, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.


స్వాగతం-సుస్వాగతం
ఇనగంటి ప్రేమలత-జగన్నాథరావు
మేక సంపత్
ZPTC
పీట్ల మంజుల-గోపాల్
కొట్టె భూమయ్య
శ్రీమతి పుట్ట శైలజ గారు
సర్పంచ్, మంథని
పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి
పూదరి సత్యనారాయణ
మల్క రామస్వామి
భాద్రపు మల్లేష్
పొనగంటి కనకయ్య
దామెర సంపత్
కలవేని సదానందం
మేదరవేని కుమార్ యాదవ్
సర్పంచులు :
కెక్కర్ల సదానందం
ఆకుల గట్టయ్య
జగన్నాదుల మల్లయ్య
రేండ్ల అశోక్
కొంతం సత్యనారాయణ
సుంకరి మాధవి
సంగతి లక్ష్మి నర్సయ్య
బోగె లింగయ్య
పులిపాక శారద
రుద్రపట్ల సునీత
ఎంపీటీసీలు :
బుర్ర పద్మ
కొట్టె భూమయ్య
దేవి స్రవంతి
ఆశా కుమారి
ఊట్ల గోపాల్‌రెడ్డి
గాదె అనురాధ
మంథని నియోజకవర్గ చరిత్రలో మన ఊరు మన ఎమ్మెల్యే అనే బృహత్తర కార్యక్రమాన్ని
చేపట్టి ఊరురాపర్యటిస్తూ ప్రజల సంక్షేమం పల్లెల అభివృద్ధికి బాటలు వేస్తూ నియోజకవర్గాన్ని
ప్రగతి పథంలో నడిపిస్తున్న పుట్ట మధుకర్ గారికి స్వాగతం-సుస్వాగతం....
ఇనగంటి రామారావు
S/o ప్రేమలత-జగన్నాథరావు, ఎంపీపీ, కమాన్‌పూర్

నేడు మంత్రి ఈటల, వివేక్ పర్యటన


చెరువు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- కళాశాల భవనాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం
- లొంక కేసారం నుంచి 'మన ఊరు మన ఎమ్మెల్యే' షురూ..
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పుట్ట మధు


నిర్మాణం పూర్తయిన క్యాంపు కార్యాలయం

ప్రారంభానికి సిద్ధమైన అధనపు తరగతి గదులు



మంథని, నమస్తే తెలంగాణ: పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాక మంత్రి ఈటల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జీ. వివేకానంద మంథనికి సోమవారం రానున్నారు. ఉదయం 9 గంటలకు మంథనిలో రూ. కోటితో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని వారు ప్రారంభించనున్నారు. అనంతరం మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో రూ. 99లక్షలతో నిర్మించిన కళాశాల అధనపు తరగతి గధులను, బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో రూ. కోటితో నిర్మించిన కళాశాల అధనపు తరగతి గదులను వారు ప్రారంభించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్ట మధు మలివిడతగా నిర్వహించనున్న 'మన ఊరు మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఉమ్మడి కమాన్‌పూర్ మండలం లొంక కేసారం గ్రామం నుంచి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే పుట్ట మధు పట్టణంలో ద్విచక్ర వాహనంపై సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రారంభానికి సిద్ధమైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని, బాలికల, బాలుర జూనియర్ కళాశాలల్లో నిర్మితమైన అదనపు తరగతి గధులను ఆయన పరిశీలించారు. అంతకు ముందు పోశమ్మవాడలో ప్రభుత్వం నిర్మిస్తున్న 92 డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఆ తర్వాత రూ. 59 లక్షలతో చేపట్టిన పోశమ్మవాడలోని చెరువు పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. ద్విచక్రవాహనంపై సాదా సీదాగా పర్యటిస్తూ ఉదయాన్నే అందర్నీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయన వెంట మంథని సర్పంచ్ పుట్ట శైలజ, పుట్ట లింగమ్మ ట్రస్టు చైర్మన్ బిట్టు శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు కొండా శంకర్, నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, గర్రెపల్లి సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాస్, కొట్టె రమేశ్, కాంట్రాక్టర్లు ఆకుల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ


మృతదేహాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే

మంథని, నమస్తే తెలంగాణ: పట్టణంలోని వడ్లవాడలో శనివారం మృతి చెందిన మల్లోజు నర్సమ్మ మృతదేహాన్ని ఆదివారం ఉదయం ఎమ్మెల్యే పుట్ట మధు సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మంథని సర్పంచ్ పుట్ట శైలజ, టీఆర్ఎస్ మంథని మండల అధ్యక్షుడు కొండా శంకర్, నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్‌తో పాటు పలువురు ఉన్నారు.

ట్రస్టు నుంచి ట్రై సైకిల్ వితరణ


దివ్యాంగుడికి ట్రైసైకిల్‌ను అందిస్తున్న నాయకులు

మంథని, నమస్తే తెలంగాణ: పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు నుంచి మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పర్శ శంకర్ అనే దివ్యాంగుడికి చైర్మన్ బిట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్‌ను అందజేశారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు నివాసం వద్ద ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, ట్రస్టు మండల కో-ఆర్డినేటర్ బత్తుల విజయలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు లింగయ్య, మంథని సదయ్య, రాయినేని కుమార్, పుట్ట రామయ్యతో పాటు పలువురు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కమాన్‌పూర్: నాగారం పంచాయతీ పరిధి శాలపల్లె సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాలు.. పెద్దపల్లి మండలం రాఘవపూర్‌కు చెందిన మోదుంపల్లి లింగయ్య (50) గోదావరిఖనిలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. మార్గమధ్యలో శాలపల్లె వద్ద వాహనంపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి ఎస్ఐ మధుసూధన్‌రావు, పోలీసుసిబ్బంది చేరుకుని, పరిశీలించారు. మృతదేహాన్ని పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు.

5, 6 తేదీల్లో సమావేశాలు

మంథని, నమస్తే తెలంగాణ: జనవరి 5, 6 తేదీల్లో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు సిరిసిల్ల జిల్లా వేముల వాడలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ, బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కొండపాక సత్యప్రకాష్ తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ భోగోజు శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం శంకర్, మండల నాయకులు, తదితరులున్నారు.

'మన ఊరు మన ఎమ్మెల్యే' ఏర్పాట్ల పరిశీలన


సమావేశ స్థలం వద్ద నాయకులు

రామగిరి : ఎమ్మెల్యే పుట్ట మధు తలపెట్టిన 'మన ఊరు మన ఎమ్మెల్యే' కార్యక్రమం సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని లోంకకేశారంలో ప్రారంభం కానుంది. ఈ మేరకు సమావేశ స్థలం వద్ద ఏర్పాట్లను టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూదరి సత్యనారాయణ గౌడ్, కమాన్‌పూర్ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్ పరిశీలించారు. అయితే ఎమ్మెల్యే మధు ఈ కార్యక్రమాన్ని లోంకకేశారం గ్రామం నుంచి తలపెట్టడం ఇది మూడోసారి కావడం విశేషం. మంథని ఆసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలోనే ఏ ఎమ్మెల్యే ఇంత వరకు చేపట్టని ఈ వినూత్న కార్యక్రమాన్ని మూడోసారి చేపడుతున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీఆర్ఎస్ శ్రేణులు పెద్దెత్తున కదిలివచ్చి ప్రజల కష్ట సుఖల్లో పాలుపంచుకోవాల్సిన బాధ్యతను చేపట్టాలని స్థానిక టీఆర్ఎస్ నాయకులు కోరారు. వారి వెంట కల్వచర్ల సర్పంచ్ రేండ్ల ఆశోక్, ఎంపీటీసీ సభ్యురాలు భూక్య ఆశాకుమారి, కమాన్‌పూర్ టీఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు ఆరెల్లి కొమురయ్య, ఆసం తిరుపతి, కొట్టె రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పర్యటన వివరాలు..

జనవరి– 2న కమాన్‌పూర్ మండలం గుండారం, రాజాపూర్, రొంపికుంట, నాగారం, పెంచికలపేట, 3న కన్నాల, జిడినగర్, రాణాపూర్, కమాన్‌పూర్, ముల్కలపల్లి, వెంకట్రావ్‌పల్లి, 4న రామగిరి మండలం సుందిళ్ల, ముస్త్యాల, జల్లారం, పెద్దంపేట, 5న బేగంపేట, నవాబ్‌పేట, నాగెపల్లి, రత్నాపూర్, పన్నూర్, అదే రోజు సాయంత్రం 4 గంటలకు సెంటినరీకాలనీలోని తెలంగాణ చౌరస్తాలో ముగింపు కార్యక్రమం ఉంటుందని నాయకులు తెలిపారు.

పోలీసులకు సేవా పతకాలు

ఫెర్టిలైజర్‌సిటీ : రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులకు ప్రకటించిన సేవా పతకాలు జిల్లాలో ముగ్గురికి వరించాయి. ఇందులో రామగుండం కమిషనరేట్ డయల్ 100 ఎస్ఐ గుడుగుల శ్రీనివాస్, గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐ దామెర శంకర్, ఎన్టీపీసీ ఏఎస్ఐ కత్తి రాంచందర్‌కు సేవా పతకాలు లభించాయి.

గుడుగుల శ్రీనివాస్



ఎలిగేడు గ్రామానికి చెందిన గుడుగుల శ్రీనివాస్ 1990లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి హెడ్ కానిస్టేబుల్‌గా మంథని, ఎస్సైగా వరంగల్ రూరల్, కరీంనగర్ రూరల్‌లో పని చేశారు. 1996లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందగా, 2000లో ఏఎస్ఐగా, 2014లో ఎస్ఐగా పదోన్నతి పొందారు. అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిషేధిత మావోయిస్టుల అణచివేతకు ఎంతో కృషి చేయగా, 1997లో ఆగస్టులో పగుళ్లగుట్టలో జరిగిన ఎదురుకాల్పుల్లో రెండు కళ్లు కోల్పోయాడు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పథకం ప్రకటించింది.

దామెర శంకర్



విలేజ్ రామగుండానికి చెందిన దామెర శంకర్ 1989లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. సిరిసిల్ల, వేములవాడ, రామగుండం ట్రాఫిక్, ధర్మపురి, ధర్మారంలో పని చేశారు. హెడ్‌కానిస్టేబుల్‌గా 2012లో పదోన్నతి పొందిన ఆయన, 2016లో ఏఎస్సైగా పదోన్నతి పొందారు. సిరిసిల్లలో పని చేస్తున్న సమయంలో మావోయిస్టుల అణచివేతకు కృషి చేశారు. ప్రస్తుతం గోదావరిఖని టూ టౌన్ నుంచి రామగుండం ఎస్‌బీలో ఏఎస్సై అటాచ్డ్‌గా పని చేస్తున్నాడు.

కత్తి రాంచందర్



వరంగల్ జిల్లాకు చెందిన రాంచందర్ 1983లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. రామగుండం, జగిత్యాల, చిగురుమామిడిలో పని చేశారు. 2010లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది 2015లో ఏఎస్సైగా మహదేవపూర్, కమలాపూర్, రాయికల్, హుజూరాబాద్‌లో విధులు నిర్వహించారు. హుజూరాబాద్‌లో ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకోవడంతో పాటు కమలాపూర్ ఏరియాలో అనేక దొంగతనం కేసులను ఛేదించాడు. 1998లో ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాడు.

ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో 50 మంది చేరిక


పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, నమస్తే తెలంగాణ: మంథని ఎమ్మెల్యే పుట్ట మధు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆదివారం పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద మండలంలోని బిట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రాయినేని కుమార్, రైతు కన్వీనర్ మంథని సదయ్య, మండల ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి తోటపెల్లి రాజబాపు, మండల ప్రచార కార్యదర్శి కట్టెకోళ్ల సమ్మయ్య, రైతు కన్వీనర్ బుద్దార్థి రవి, తోటపల్లి శంకర్‌ల ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పుట్ట మధు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లెపల్లెనా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. గ్రామానికి చెందిన జనగామ సంతోష్, సంఘం ప్రశాంత్, తోటపల్లి కుమారస్వామి, తోటపల్లి రిషి, ఇసంపల్లి రాకేష్, ఇసంపల్లి సురేష్, కొయ్యల శ్రీకాంత్, అక్కపాక సాగర్, తోటపెల్లి శ్రావణ్, తోటపల్లి సంపత్, గుండా అనీల్, తోటపల్లి సంపత్, గుండా అనీల్, తోటపల్లి సంతోష్, కొయ్యల నగేష్‌తో పాటు పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మారుపాక కొమురయ్య, ఉపసర్పంచ్ పిట్టల సమ్మయ్య, మండల యూత్ ప్రచార కార్యదర్శి ముత్తినేని నరేష్ ఉన్నారు.

■ రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం ■ కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాలకు నీరు
■ కులవృత్తుల అభివృద్ధికి పెద్దపీట ■ నేటి నుంచి సాగుకు 24 గంటల విద్యుత్తు సరఫరా ■ ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

'వ్యవసాయానికి పెట్టుబడి' చారిత్రాత్మకం



సమావేశంలో మాట్లాడుతున్న ఈద శంకర్‌రెడ్డి

సుల్తానాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'వ్యవసాయానికి పెట్టుబడి' పథకం చారిత్రాత్మకమనీ, దేశంలో ఇలాంటి కార్యక్రమం అమలు చేస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమేనని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సుల్తానాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి దిగ్విజయంగా నాలుగేళ్లు పూర్తి చేసుకుని నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారనీ, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. పథకాలను ప్రవేశ పెట్టడంలో దేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తున్నదనీ, నదులను అనుసంధానం చేసి నీటిని పొదుపు చేసి కరువు కాలంలో సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి మొదటిసారిగా నీరు తెచ్చుకున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నూతన జర్మన్ టెక్నాలజీతో చేస్తున్న పనుల ద్వారా రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎస్సారెస్పీలో నింపేందుకు కసరత్తు చేస్తున్నారని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటికే 37 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేశామని, బీసీల అభ్యున్నతికి కేసీఆర్ నూతన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. అలాగే రైతులకు నూతన సంవత్సరం కానుకగా జనవరి 1 అర్ధరాత్రి నుంచి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఎస్సారెస్పీ కాలువలపై ఆధారపడిన రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలనీ, నీటిని పొదుపుగా వాడుకుని ప్రభుత్వానికి సహకరించాలన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు కాంపెల్లి నారాయణ, గడ్డం సత్యనారాయణ, పడాల సతీశ్ గౌడ్, రాజోజుల శివ తదితరులున్నారు.

నూతన సంవత్సరంలో సమూల మార్పులు

■ అభివృద్ధిలో వేగం పెంచుతాం ■ 'నమస్తే'తో ఆర్టీసీ చైర్మన్ సోమారపు



గోదావరిఖని, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరంలో రామగుండం నియోజకవర్గంలో సమూల మార్పులు చూస్తారనీ, ఇది అభివృద్ధికి బాటలు వేసే ఏడాదిగా నిలిచిపోతుందని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. నియోజకవర్గంలోని ఇంటింటికీ తాగునీరందించే కార్యక్రమం మరో రెండు నెలల్లోనే అమల్లోకి వస్తుందనీ, ఇప్పటికే మిషన్ భగీరథ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రామగుండం పట్టణ, పల్లె ప్రాంతాల్లో అందరికీ తాగునీరు అందిస్తామన్నారు. కార్పొరేషన్‌కు రెండేళ్లకుగాను కేటాయించిన రూ.200 కోట్ల పనులను ఈ యేడాది పూర్తి చేస్తామనీ, అన్ని డివిజన్లలో వసతులు కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ.5కోట్లు కేటాయించామనీ, త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. ఒకవైపు రామగుండం ఎన్టీపీసీ విస్తరణ, మరోవైపు ఎఫ్‌సీఐ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయనీ, వేగంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

OFFICE OF THE KARIMNAGAR MUNICIPAL CORPORATION
Ph.No. 0878-2243438, Fax No.0878-2240624, Email:knrcmnr@rediffmail.com

'e'Procurement Tender Notice

No.E1/1828/MCK/2017-18 Date: 29-12-2017

Name of Work: 1) Supply and delivery of 9.1 meters CC Poles iron Clamps (2 sets, bottom & top) and cable for various divisions of MCK ECV Rs.8.23 Lakhs under MGF

Bid Document Downloading Start Date	: 30-12-2017 - 05.00 PM
Bid Document Downloading End Date	: 04-01-2018 - 03.00 PM
Last Date & Time for Receipt of Bids	: 04-01-2018 - 04.00 PM
Technical Bid opening date & Time	: 04-01-2018 - 05.00 PM Onwards

Further details can be seen at on www.eprocurement.gov.in web site.

Sd/- Executive Engineer, Karimnagar Municipal Corporation.

రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు

జగిత్యాల, నమస్తే తెలంగాణ : హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బీసీ విద్యార్థి మహాగర్జనలో రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను జగిత్యాల బీసీ నాయకులు సన్మానించారు. ఈ సమావేశంలో బీసీ సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేసిన శ్రీనివాస్ గౌడ్‌ను జిలా అధ్యక్ష, కార్యదర్శులు గాజుల నాగరాజు, చింతల గంగాధర్, రాష్ట్ర నాయకులు మోత్కూరి సుదీర్ కుమార్, యువజన నాయకులు బొట్ల నాగరాజు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు మారవేని శివక్రాంతి, సంగని శివతేజ, జీ సురేశ్ సన్మానించారు.

ఆపీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు



మాట్లాడుతున్న సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ : జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆపీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డా.సంజయ్ కుమార్ రోగులకు ఉచితంగా ఆదివారం కంటి శస్త్ర చికత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల, రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్, మేడిపల్లి మండలాలకు చెందిన 28మందికి ఉచి త కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఎవిఎల్‌ఎన్ చారి, టీవీ సూర్యం, లక్ష్మి నారాయణ, రాజేశం, రాంచంద్రం, పావని ఆసు పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆనంద నిలయంలో కొత్త సంవత్సర వేడుకలు



బాల సదన్‌లో కేక్ కట్ చేస్తున్న సభ్యులు

జగిత్యాల టౌన్ : కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ గుండేటి రాజు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆనంద నిలయంలో ముందస్తు కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త సంవత్సర కేక్ కట్ చేసి 2018కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాబోవు నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, విద్యార్థులు బాగా చదివి అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు టీవీ సూర్యం, కౌన్సిలర్ గాజుల రాజేందర్, కాంగ్రెస్ నాయకుడు బండ శంకర్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘ నాయకుడు బోనగిరి దేవయ్య, సిరిసిల్ల వేణుగోపాల్, కోటగిరి వంశీధర్, బోనాల సునీతరావు, స్వప్న, నమిలికొండ సాకేత్, వసతి గృహ అధికారిణి షబానా తదితరులు పాల్గొన్నారు.

6న జాతర టెండర్లు..

సారంగాపూర్ : బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఈనెల 6న జాతర టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి శ్రీనివాస్ తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలు జనవరి 27 నుంచి ప్రారంభమయ్యే జాతర బ్రహ్మోత్సవాల్లో గుట్టపైన దుకాణాలు నిర్వహించుకునేందుకు సీల్డ్, బహిరంగ టెండర్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు టెండర్లలో పాల్గొనాలని పేర్కొన్నారు. జాతర బ్రహ్మోత్సవాలు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 7వరకు జరుగుతాయన్నారు. టెండర్లలో పాల్గొనే వారు ధరావత్తు సొమ్ము ను నగదు, డీడీల రూపంలో చెల్లించాలని చెక్కులు స్వీకరించమని పేర్కొన్నారు. కొబ్బరి కాయలు, బెల్లం, లడ్డుపులిహోర, గండదీపంలో పోసేందుకు నూనే అమ్మునేందుకు నిర్వహంచే టెండర్‌కు ధరావత్తుగా 20వేలు, పట్టేనామాలు, కోరమీసాలు, చిప్పల సేకరణకు 10వేలు, తలనీలాలు పోగుచేసుకునేందుకు 5వేలు చెల్లించాలన్నారు.

రేపు ఉమ్మడి జిల్లా ప్రైవేట్ దవాఖాన బంద్

హౌసింగ్‌బోర్డుకాలనీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నేషనల్ మెడికల్ కమీషన్ బిల్లును వ్యతిరేకిస్తూ, జనవరి 2(మంగళవారం) దేశ వ్యాప్తంగా ప్రైవేట్ దవాఖానలు, నర్సింగ్ హోంలను మూసివేయాలని నిర్ణయించినట్లుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, ఆనంద్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు ఒక రోజు బంద్‌ను పాటిస్తున్నట్లు తెలిపారు.

మున్నూరు కాపు పత్రిక 5వ వార్షికోత్సవం

జగిత్యాల టవర్ సర్కిల్ : మున్నూరుకాపు పత్రిక 5వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఎడిటర్ కోల జనార్దన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి నేత నేతి విద్యాసాగర్ చేతుల మీదుగా మున్నూరుకాపు 2017 అవార్డును డాక్టర్ పుప్పాల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు కోకన్వీనర్ బండారి రాజ్ కుమార్, దీటి అంజయ్య పటేల్, పత్రిక జిల్లా ఇన్‌చార్జి, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రీయల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

★**స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★**అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్,** సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★**1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2)** ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాప్‌లలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★**యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్)** 300/500 గ|| ఫ్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★**Home Q. in Best Property Site. Our** Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★**యాదగిరిగుట్ట సైదాపురం** YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★**తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట** దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్వా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★**త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి,** మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★**ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR** రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★**జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15** లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved
• ఎలక్ట్రిసిటీ, డ్రైనేజి, అన్ని సి.సి.రోడ్స్ ఔటర్ రింగ్ రోడ్ 1.5 కి.మీ.
• 24x7 సెక్యూరిటీ, 4 కి.మీ. దూరంలో MMTS రైల్వే స్టేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు.
9849588299

★**Wanted Marketing Executives for General** Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★**న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు** న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★**నూతన సంవత్సర శుభాకాంక్షలతో...** Dr.BRV రాజేంద్రన్ బొప్పాస్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★**మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE,** ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★**మీన్స్ ఛారిటబుల్** ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★**బంగారం విడిపించబడును.** బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★**స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్** P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★**బ్యాంకులో ఉన్న మీ** బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★**మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు** సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★**నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో** 4 లైన్స్ మెయిన్‌రోడ్ , గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

WANTED DEVELOPMENT SITES



అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
H.O.: Opp: Lane Ashtalakshmi Temple, Plot No.168, Road No.4, Vasavi Colony, Hyd-35. B.O.: Opp: TCS Building, Main Road, Adibatla
Proprietor: CHANDU Email: slnrealtors2011@gmail.com
Ph: 90147 46056,79816 16367

JB'S SERENE CITY
hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★**నూతన సంవత్సర శుభాకాంక్షలు:** PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★**హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ,** పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★**Hyd** కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★ **BB Nagar HMDA Open Plots, Opp:** Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★మధ్య తరగతి వారికి **శుభవార్త: 36** నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమన్‌గల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont : 8885731233 9948033142

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd
Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★**SC** మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★**ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd.** కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★**ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully** Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD
డైరెక్టర్
9010708466

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే **DTCP** అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★**స్వయం ఉపాధి శిక్షణ :** మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★**ఏజెంట్స్ కావలెను:** తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★**పేపర్ ప్లేట్ మెషిన్స్** కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★**Chartered Valuer : Jitender Associates** wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★**శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో** గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★ **అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును.** వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. **Cell : 9959148144.**
NT-186362

★ **శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో** స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ : **9949243621.**
NT-186362

hmda APPROVED LAYOUT
L.P.No. : 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : **9959896622.**
NT-186362

★**శివ మ్యారేజ్ బ్యూరో** అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★**1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్** ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★**శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts,** 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★**మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA** అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ధర్మారంలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు





పెద్దపల్లిలో మద్యం దుకాణం వద్ద జనం సందడి



కొనుగోలుదారులతో కళకళ లాడుతున్న బేకరి

'నయా' జోష్..

- జిల్లాలో న్యూ ఇయర్ హంగామా
- అర్ధరాత్రి ఆనందోత్సాహాల నడుమ 2018కు ఘన స్వాగతం
- స్పెషల్ ఆఫర్లతో ఆకట్టుకున్న వ్యాపారులు



ధర్మారంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

(పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

జిల్లా వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజలు గ్రీటింగ్స్, వాట్సప్, ఫేస్ బుక్‌ల ద్వారా బంధువులు, స్నేహితులు, సన్నిహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుని ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసుకుని, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. 2016కు కూడా ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం మధ్యాహ్నం నుంచే జిల్లాలో కొత్త సంవత్సరం వేడుకల సందడి కనిపించింది. విద్యార్థులు, యువత కేరిం-తల నడుమ అర్ధరాత్రి వరకు న్యూ ఇయర్ వేడుకలు మిన్నంటాయి. అన్ని వర్గాల ప్రజలు సంబురాల్లో మునిగితేలారు. పలు విద్యా సంస్థల్లో పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు. వసతి గృహాల్లో సైతం విద్యార్థులు కేకులు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెబుకున్నారు. సినిమా పాటల నృత్యాలతో సందడి చేశారు.

జోరుగా కేకుల అమ్మకాలు..

జిల్లావ్యాప్తంగా కొత్త సంవత్సరం జోష్ కొట్టొచ్చినట్లు కనిపించింది. స్పెషల్ ఆఫర్లతో జిల్లా అంతటా కేకుల అమ్మకాలు జోరుగా సాగాయి. చాలా చోట్ల కేకులను అందంగా తయారు చేసి అమ్మకానికి పెట్టడంతో వాటిని కొనుగోలు చేసేందుకు పలువురు ఉత్సాహం చూపారు. యువకులు బైక్‌లపై తిరుగుతూ వేడుకలు జరుపుకున్నారు. మరోవైపు వైన్స్ షాపుల వద్ద మందుబాబులు బారులు తీరారు. అర్ధరాత్రి 12గంటలు దాటగానే పలువురు దేవుళ్లకు పూజలు చేస్తే మరికొంత మంది కేకులు కోసి, స్వీట్లు పంచుకొని పటాకలు కాల్చి సంబురాలు జరుకున్నారు. రాత్రి సమయంలో యువకులు మద్యం కొనుగోలు చేసి తీసుకెళ్లడంలో బిజీగా కనిపించారు.

ఫలించిన పోలీసుల వ్యూహం..

నూతన సంవత్సరం వేడుకలు శృతి మించకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. రామగుండం కమిషనర్ దుగ్గల్ వేడుకలపై నిఘా వేయాలని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని పట్టుకునేందుకు బ్రీత్ అన్‌లైజర్స్‌తో తనిఖీలు చేపట్టారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమయ్యే వారినీ, అతివేగంగా వాహనాలు నడిపే వారినీ, బైక్‌లపై ఇద్దరి కంటే ఎక్కువగా వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో యువతలో కాస్త దూకుడు తగ్గింది. చాలా చోట్ల వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

పోలీసులకు ప్రజలు సహకరించాలి..

- విక్రమ్‌జిత్ దుగ్గల్, రామగుండం పోలీస్ కమిషనర్

కొత్త సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషరేట్ పరిధిలోని ప్రజలు పోలీసులకు సహకరించాలి.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతేడాదితో పొల్చుకుంటే ఈఏడాది నేరాల సంఖ్య తగ్గింది. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఇస్తున్న సూచనలను ప్రజలు పట్టించుకోవడం లేదు. దీని వలన కొన్ని నేరాలు పెరిగిపోతున్నాయి. కొత్త సంవత్సరంలో నేరాలు తగ్గాలంటే పోలీసులు ఇస్తున్న సూచనలు తప్పకుండ పాటించాలి. పెద్దపల్లి జిల్లాలో త్వరలో ప్యామిలి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నం. పెద్దపల్లిలో మహిళ పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌తో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన కొత్త సంవత్సరంలో మరిన్ని నేరాలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. కొత్త ఏడాదిలో కమిషరేట్ పరిధిలో ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడానికి సహకరించాలి.

కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి

ఎలిగేడు : కళాకారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కోలాటంలో శిక్షణ పొందిన 50 మంది యువతులు, చిన్నారులకు కోలలు, దుస్తులను ఆదివారం ఎంపీపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ఇతోదికంగా పాటుపడుతుందన్నారు. కళాకారుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. నిజామాబాద్ ఎంపీ కవిత తెలంగాణ సంస్కృతిని చాటేందుకు విదేశాల్లో కూడా బతుకమ్మ వేడుకలు జరుపుతూ, తెలంగాణ సంస్కృతిని పరిరక్షించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కవ్వంపల్లి దుర్గయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు, కోలలు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మి

ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి

- పోలీస్ కమిషనర్ విక్రమ్ జీత్ దుగ్గల్
- ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం ప్రారంభం

ఫెర్టిలైజర్ సిటీ : రామగుండం కమిషనరేట్ పరిధిలోని రెండు జిల్లాల్లో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రమాదాల నివారణ కోసం రానున్న 2018లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ రివల్యూషన్ పేరుతో ప్రమాదాలు జరగకుండా బాధితుల కోసం అండగా ఉంటామన్నారు. మద్యం మత్తులో ప్రమాదాలు కొనితెచ్చుకొని కుటుంబాలను వీధి పాలు చేయకూడదన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాహనదారులు హెల్మెట్లు ధరించడంతో పాటు సంబంధిత కాగితాలు సైతం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆయన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రవీణ్‌కుమార్, సీసీఎస్ ఏసీపీ చంద్రయ్య, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, సబ్ డివిజనల్ ఏసీపీ అపూర్వరావు, సీఐ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీపీ దుగ్గల్

చాక్‌పీస్‌పై న్యూఇయర్ శుభాకాంక్షలు





చాక్‌పీస్‌పై అక్షరాలు చెక్కిన రజినీకాంద్

ఓదెల : 2018 న్యూఇయర్ శుభాకాంక్షలను ఓ మైక్రో ఆర్టిస్ చాక్‌పీస్‌పై అక్షరాలు చెక్కి విన్నూత్నంగా తెలిపాడు. ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన ఆడెపు రజనీకాంత్ చాక్‌పీస్‌పై 0.9 సెంటీ మీటర్ల ఎత్తు ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిమను, న్యూఇయర్ అక్షరాలను సుమారు 13 గంటల పాటు శ్రమించి చెక్కి, శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక అభివృద్ధికి టీటీఆర్ కృషి

ఎలిగేడు : పేదల శక్తి సామర్థ్యాలను సామాజిక అభివృద్ధికి ఉపయోగించుకోవాలన్న లక్ష్యంతో టీటీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తానిపర్తి తిరుపతిరావు పేర్కొన్నారు. ఎలిగేడు మండలం శివపల్లిలో 16 మంది కళాకారులకు డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడారు. కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె సుందర్, నాయకులు శంకర్, ఆకారి రాజేశం, కాసర్ల మధుసూధన్‌రెడ్డి, పొన్నాల లచ్చయ్య, పోచయ్య, కొండయ్య, రజియ, ఇరుగురాల అజయ్, చొక్కయ్య, మనోజ్, తిరుమల్‌రావు, బొంకూరి మధు, కోల నాగరాజు, కనవేని సతీశ్, బంక గౌతమ్, అరవింద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు డప్పులు అందజేస్తున్న తానిపర్తి తిరుపతిరావు

సింగరేణి

ntnews.com ntpdpl.com

ఆర్థిక సాయం



విరాళాలను అందజేస్తున్న చందర్

గోదావరిఖని టౌన్: గణేశ్‌నగర్‌కు చెందిన కట్కోజుల శంకరాచారి కొంత కాలంగా లివర్ వ్యాధితో బాధపడుతుండగా, అతని పరిస్థితిని నీడ స్వచ్ఛంద సంస్థ సోషల్ మీడియాలో ప్రచారం చేసి విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టింది. దీంతో స్పందించిన పెద్దపల్లి జిల్లా స్వర్ణకారుల సంఘం, స్థానిక స్వర్ణకారులు, బ్రహ్మదస్వామి ఆలయ కమిటీ వారి సహకారంతో రూ.30వేలు విరాళం అందించగా, వీటిని ఆదివారం టీఆర్‌ఎస్ నాయకులు కోరుకంటి చందర్ చేతుల మీదుగా శంకర్‌కు అందజేశారు. ఇక్కడ సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్ గౌడ్, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణాచారి, జిల్లా స్వర్ణకారుల సంఘం నాయకులు ముడుపు రాంనర్సయ్య, సదానంద చారి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అధ్యక్షులు తంగళ్లపల్లి శంకరమూర్తి, నరహరి ఉన్నారు.

వృద్ధుల ఆశ్రమానికి..

గోదావరిఖని టౌన్: స్థానిక తిలక్‌నగర్‌లో శ్రీధర్మశాస్త్ర నిత్యన్నదాన వేదిక వృద్ధుల ఆశ్రమానికి శ్రీరామ విద్యానికేతన్ స్టూడెంట్ అసోసియేషన్ పూర్వ విద్యార్థులు ఆశ్రమ నిర్వాహకుడు కౌటం బాబుకు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవ చేయడం గొప్ప అదృష్టమన్నారు. తమవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఆశ్రమానికి ఉంటాయని తెలిపారు. ఇక్కడ సూర్యదేవర జ్యోతి, మహేందర్, రమేశ్, ఉదయ్, సరస్వతి, శారద ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



విధుల్లో చేరిన వెంకటేశ్వర్లు

యైటింక్లయిన్ కాలనీ: గోదావరిఖని టూ టౌన్ సీఐగా సీహెచ్ వెంకటేశ్వర్లు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా ఇదివరకు పని చేసిన చల్లా దేవారెడ్డి మంచిర్యాల సీఎస్‌ఆర్ విభాగానికి బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించకుండా ప్రజలంతా స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

డివిజన్ కమిటీలు..

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 9 డివిజన్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించినట్లు యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు ముస్తఫా తెలిపారు. 8వ డివిజన్‌కు సిరిసిల్ల శ్రీకాంత్, 10వ డివిజన్‌కు రాపెల్లి మహేందర్, 15వ డివిజన్‌కు ఎండీ అజారుద్దీన్, 27వ డివిజన్‌కు చింతల నరేశ్, 39వ డివిజన్ శ్రీను నాయక్, 41వ డివిజన్ చంద్రమౌళి, 42వ డివిజన్ రవికుమార్, 43వ డివిజన్ వెంకటేశ్, 45వ డివిజన్ శ్రీనివాస్ నియమితులయ్యారు.

ఎల్కలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఫెర్టిలైజర్‌సిటీ: మండలంలోని ఎల్కలపల్లిలో శనివారం ఓ ప్రైవేటు వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు శ్రీధర్ 200 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచితంగా వైద్య సేవలందించేందుకు వైద్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇక్కడ వైద్య సిబ్బంది రాము, సంతోష్, తిరుపతి, శోభ, నాగరాజు ఉన్నారు.



నూతన సంవత్సర కానుక

- 3157 మంది కార్మికులకు పదోన్నతులు
- యాజమాన్యం ఉత్తర్వులు
- కార్మికుల హర్షం

ఏరియా	పదోన్నతి కార్మికులు
కొత్తగూడెం కార్పొరేట్	63
కొత్తగూడెం	188
మణుగూరు	136
ఇల్లెందు	83
రామగుండం-1	400
రామగుండం-2	170
రామగుండం-3	235
భూపాలపల్లి	490
శ్రీరాంపూర్	1040
మందమర్రి	272
బెల్లంపల్లి	80
మొత్తం	*3157*

కొత్తగూడెం ప్రతినిధి, నమస్తే తెలంగాణ: సింగరేణి కార్మికులకు నూతన సంవత్సర కానుకగా యాజమాన్యం తీపి కబురు అందించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా 3,157 మంది కార్మికులకు సర్వీస్ అనుబంధ పదోన్నతులు (ఎస్‌ఎల్‌పీ) ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తున్నది. సింగరేణి కార్మికులపై మొదటి నుంచి ప్రత్యేక దృష్టి సారిస్తున్న కేసీఆర్ అనేక వరాలు కురిపిస్తున్నారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతున్నారు. ఈ క్రమంలో టీఆర్‌ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా ఆవిర్భవించిన తర్వాత సింగరేణీయులందరికీ ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రభుత్వం ఆర్థిక లబ్ధి చేకూర్చే కార్యక్రమాలతో పాటు పదోన్నతులను కల్పిస్తోంది. ఇందులో భాగంగా నూతన సంవత్సర కానుకగా 3,157 మంది కార్మికులకు సర్వీస్ అనుబంధ పదోన్నతులు (ఎస్‌ఎల్‌పీ) ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సంస్థలో అండర్‌గ్రౌండ్‌లో ఒకే కేటగిరిలో ఏడేళ్లు పూర్తి చేసిన కార్మికులకు, ఉపరితలం(సర్ఫేస్) లో ఒకే కేటగిరి / గ్రేడ్‌లో ఎనిమిదేళ్లు పూర్తి చేసిన కార్మికులకు సర్వీస్ లింకుడ్ ప్రమోషన్స్ (ఎస్‌ఎల్‌పీ) స్కీమ్‌ను 2018 జనవరి 1వ తేదీ నుంచి ఏరియాల వారీగా పదోన్నతులిచ్చేందుకు యాజమాన్యం ఉత్తర్వులిచ్చింది.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి: పాలకుర్తి మండలంలోని కన్నాల బోడగుట్టపల్లి, జీడీనగర్‌లలో మల్క రామస్వామి, సూర సమ్మయ్య కుటుంబ సభ్యులను ఆదివారం ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పరామర్శించారు. మల్కరామస్వామి తండ్రి నారాయణ అనారోగ్యంతో మృతిచెందగా, సూర సమ్మయ్య సోదరుడు సూర రవి ప్రమాదంలో చనిపోయాడు. ఈ సందర్భంగా రెండు కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పారు. ఎంపీపీ ఆడెపు రాజేశం, కేశోరాం యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి, టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, పలువురు టీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఉన్నారు.



సూర రవి కుటుంబ సభ్యుల్ని పరామర్శిస్తున్న ఆర్టీసీచైర్మన్

ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబాన్ని శనివారం ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కంక మధుకు రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. గాయపడిన గీత కార్మికుడిని, అనారోగ్యంతో బాధపడుతున్న మరొకరిని పరామర్శించారు. ఆర్టీసీ చైర్మన్ వెంట పాలకుర్తి మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు చిట్టబోయిన రాజ్‌కుమార్, మున్సిపల్ టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, సింహాచలం రత్నాకర్, ఎంపీటీసీ ఎల్లంకి దేవమణి, శ్రీనివాస్, కనకయ్య ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: పీఆర్టీయూ జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆదివారం ఆయన నివాస గృహంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఇక్కడ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రు సురేశ్, నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడు ఆకుల రాజన్న, కార్యదర్శి దాసరి రఘు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీశ్‌బాబు, ఆంజనేయులు, రాయమల్లు, సూర్యనారాయణతోపాటు రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, మంథని మండలాల పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు

గోదావరిఖని టౌన్: గుడ్ మార్నింగ్ పాఠశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రీమ్ ఫేర్ పేరిట చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ ముఖ్యఅతిథిగా వచ్చి, విజేతలకు బహుమతులిచ్చారు. కార్పొరేటర్ కోరుకంటి విజయ, పాఠశాలల సంఘం అధ్యక్షులు అంజిరెడ్డి, కరస్పాండెంట్ అదర్‌సండె సమ్మారావు, ప్రిన్సిపాల్ తిరుపతి, సమ్మిరెడ్డి పాల్గొన్నారు. స్థానిక క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లోనూ వేడుకలు నిర్వహించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రామకృష్ణ, రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సలాం, కేటీఎస్ స్పోర్ట్స్ కన్వీనర్ తిరుపతి పాల్గొన్నారు.

'నా జీతంలో కొంత అనాథలకు ఖర్చుచేస్తా'

- వన్ టౌన్ సీఐ మహేందర్
- ఆశ్రమంలో పిల్లల మధ్య జన్మదిన వేడుకలు



అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేస్తున్న సీఐ మహేందర్

గోదావరిఖని,నమస్తే తెలంగాణ: 'చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చా.. నా జీతంలో కొంత సమాజంలోని విధి వంచితులైన అనాథ పిల్లల కోసం ఖర్చుచేస్తా' అని గోదావరిఖని వన్ టౌన్ సీఐ-2 మహేందర్ ప్రకటించారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పని చేసి శనివారం సీఐగా పదోన్నతి పొందిన మహేందర్ ఆదివారం రాత్రి స్థానిక గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. తన బర్త్ డే రోజునే సీఐగా పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించడం సంతృప్తిగా ఉందన్నారు. ఆశ్రమంలోని పిల్లలకు తనవంతు సహాయ, సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఆశ్రమానికి 25 కిలోల బియ్యం అందజేశారు. పదోన్నతి పొంది మొదటిసారిగా ఆశ్రమానికి వచ్చిన సందర్భంగా పిల్లలు ఆయన్ను శాలువాతో సన్మానించారు. మూర్తి, పోలీస్ సిబ్బందితోపాటు ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య, భూలక్ష్మీ, ప్రసాద్, రాజు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి



మాట్లాడుతున్న మాడ నారాయణరెడ్డి

రామగుండంరూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి కార్యకర్తలకు సూచించారు. అంతర్గాం మండలంలోని గోలివాడలో శనివారం రాత్రి టీఆర్‌ఎస్ గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లోని అన్ని సామాజిక వర్గాలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నదనీ, అర్హులందరికీ అందేలా కృషిచేయాలని సూచించారు. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇక్కడ వైఎస్ ఎంపీపీ కొదురుపాక వపన్, సర్పంచ్ దబ్బెట రమ్య, ఎంపీటీసీ ధర్ని హైమావతి, రైతు సంఘం మండల కన్వీనర్ బాలసాని అంజయ్యగౌడ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ జూలలింగయ్య, నాయకులు ఆవుల గోపాల్ యాదవ్, ధర్నిమ ల్లేస్, ధరణి రాజేష్, ధరణి సంజీవ్, బాలసాని విక్రమ్, కోల ప్రణీత్ ఉన్నారు.


ఇన్‌చార్జి కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఆర్డీఓలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు


డీసీపీకి జ్ఞాపికను అందజేస్తున్న సోమారపు, దాసరి, పుట్ట మధు, సీపీ

మీ సహకారం మరువలేనిది

- కలెక్టరేట్‌లో ప్రభాకర్‌రెడ్డికి, నందనగార్డెన్‌లో డీసీపీకి ఘన వీడ్కోలు
- హాజరైన చీఫ్‌విప్, ఆర్టీసీ చైర్మన్, సీపీ దుగ్గల్, ఎమ్మెల్యేలు


ఇన్‌చార్జి కలెక్టర్‌ను సన్మానిస్తున్న టీఎన్‌జీఓ సంఘం నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ/ కలెక్టరేట్/ పెద్దపల్లి టౌన్: పెద్దపల్లి జిల్లా పాలనాధికారిగా పని చేయడం ఎంతో సంతృప్తి నిచ్చిందని, అన్ని వర్గాల నుంచి చక్కని సహకారం అందిందని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ ఉద్యోగ విరమణ సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, టీఎన్జీఓ, జిల్లా తహసీల్దార్లు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగంలో చేరిన ప్రతి వ్యక్తికి విరమణ సహజమేననీ, ఉద్యోగ సమయంలో చేస్తున్న సేవల ఆధారంగా వారికి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. జిల్లా మొట్టమొదటి జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన తర్వాత జరిగిన పరిణామాలతో ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి సాగించిన 15 నెలల పాలన సంతృప్తికరంగా ఉందన్నారు. అందుకు సహకరించిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌చార్జి కలెక్టర్ విరమణ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివిధ శాఖల అధికారులు కొనియాడారు. జిల్లా ఉద్యోగుల సంఘం, టీఎన్‌జీఓల సంఘం, జిల్లా తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు, సింగరేణి అధికారులు, బ్యాంకు అధికారులతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఇందులో ఇన్‌చార్జి డీఆర్‌ఓ అశోక్‌కుమార్, మంథని ఆర్డీఓ పద్మయ్య, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ ప్రేమ్‌కుమార్, హైదరాబాద్ డీఎస్‌ఓ రాజేశ్వర్‌రావు, సింగరేణి జీఎం విజయపాల్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ అధికారి రాజన్న, జిల్లా సహకార అధికారి చంద్రప్రకాశ్‌రెడి, అధికారులు పాల్గొన్నారు.

చక్కని సహకారం అందింది: డీసీపీ విజయేందర్‌రెడ్డి

జిల్లాలో పనిచేసిన 15 నెలల కాలం ఎంతో సంతృప్తినిచ్చిందని డీసీపీ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. డీసీపీ విమరణ సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని పెద్దపల్లిలోని నందన గార్డెన్‌లో నిర్వహించగా, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్‌తోపాటు ఎమ్మెల్యేలు దాసరి, పుట్ట మధు, మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్‌రావు హాజరయ్యారు. ఈ మేరకు డీసీపీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా నుంచి చక్కని సహకారం అందిందని చెప్పారు. అనంతరం సీపీ దుగ్గల్ మాట్లాడుతూ కమిషనరేట్‌కు రాష్ట్రంలో గుర్తింపు రావడానికి విజయేందర్‌రెడ్డికి ఉన్న అనుభవం ఎంతో ఉపయోగపడిందన్నారు. హైదరాబాద్‌లో చేసిన అనుభవం ఉండడంతో ఇక్కడ సైతం సంస్కరణలు తీసుకొని వచ్చినట్లు తెలిపారు. చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ విజయేందర్ రెడ్డి సమయస్ఫూర్తితో పని చేసే వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలను ప్రభుత్వం మరోరకంగా వినియోగించుకోవాలన్నారు. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి కేసీఆర్ రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేశారన్నారు. దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తన పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని కొనియాడగా, వృత్తిలో అనుకున్న స్థాయి దాకా వెళ్లిన వ్యక్తి విజయేందర్‌రెడ్డి అని పుట్ట మధు పేర్కొన్నారు. ఇందులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, నగర పంచాయతీ చైర్మన్ రాజయ్య, పెద్దపల్లి జడ్పీటీసీ యాట దివ్య, పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్, సీఐ మహేశ్, పోలీసు జిల్లా అధికారులు ఉన్నారు.


డీసీపీని సన్మానిస్తున్న చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

మెరుగైన ర్యాంకు రావాలి

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో రామగుండం ముందుండాలి
- ఆర్టీసీ చైర్మన్ సోమారపు పిలుపు
- టీవీ యాంకర్, స్వచ్ఛ రామగుండం అంబాసిడర్ కార్తీక హాజరు



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు, యాంకర్ కత్తి కార్తీక

ఫెర్టిలైజర్‌సిటీ: స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కేంద్రప్రభుత్వం నిర్దేశించిన ర్యాంకింగ్‌లో రామగుండం మరింత మెరుగైన స్థానం సాధించడమే లక్ష్యమనీ, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మార్కండేయ కాలనీలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన శిబిరానికి ముఖ్యఅతిథిగా వచ్చి, మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆలోచన విధానాలతో హరితహారంతోపాటు నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో శుభ్రత, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజలను ఆ దిశగా కార్యోన్ముఖుల్ని చేస్తున్నామన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రతలో పరస్పర సహకారం అందించి, రామగుండానికి 10వ ర్యాంక్‌లోగా వచ్చేందుకు కృషిచేయాలన్నారు. మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో గతేడాది రామగుండం 191వ స్థానాన్ని సాధించిందనీ, ఈ ఏడాది మరింత మెరుగైన ర్యాంక్‌ను సాధించుకునేందుకు అంతా సహకరించాలన్నారు. టీవీ యాంకర్, స్వచ్ఛ రామగుండం అంబాసిడర్ కత్తి కార్తీక మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంక్ రామగుండం సాధించేందుకు తాను కృషి చేస్తానన్నారు. అనంతరం మరో అంబాసిడర్, నాట్య కళాకారిణి గుమ్మడి ఉజ్వల మాట్లాడారు. అనంతరం నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఇంద్రజాల కళాకారుడు మ్యాజిక్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించగా, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కమిషనర్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాసరి ఉమాదేవి, మహంకాళి స్వామి, జనగామ నర్సయ్య, జిల్లా ప్రణాళిక బోర్డు సభ్యులు సోమారపు లావణ్య, బక్కి రాజకుమారి, ప్రశాంతి, ఐఎంఏ అధ్యక్షులు అనిల్‌కుమార్, జీపీపీపీజీ నాయకులు రాజ య్య,టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సత్యప్రసాద్ ఉన్నారు.